**Press Release:**
**27.07.2026**

# HMRL Additional MD Sri Ajith Reddy Conducts Field Inspection of Metro Stations – Plans for Enhanced Passenger Services

To ensure better services for metro passengers, Hyderabad Metro Rail Limited (HMRL) Additional Managing Director Mr. B. Ajith Reddy instructed officials to take necessary measures. Today, Mr. Ajith Reddy inspected Hyderabad Metro stations and nearby street-level facilities. He traveled by metro from Begumpet Station to Raidurg Metro Station, visiting platforms and concourses at Begumpet, Ameerpet, and Raidurg stations. He interacted with metro engineers and officials of Keolis, the operations partner, to understand the facilities being provided to passengers.

He emphasized that parking spaces at street level must be utilized more efficiently. After inspecting parking facilities at Begumpet, Ameerpet, and Raidurg stations, he suggested improvements. He also reviewed cleanliness and sanitation practices near the stations. Mr. Ajith Reddy pointed out that central meridian maintenance between pillars needs further improvement and expressed dissatisfaction with the performance of the agencies responsible. He directed officials not to compromise on cleanliness or quality of work.

At Raidurg Metro station, the Additional Managing Director Mr. Ajith Reddy inspected the skywalk, the connecting routes from the metro to IT companies, and the movement of passengers at the Mindspace junction. He instructed officials to ensure more systematic arrangements during peak hours. He also reviewed the commercial spaces located beneath the metro stations. Emphasizing passenger convenience and safety, he directed that providing a comfortable and secure travel experience should remain the highest priority.

The Additional MD instructed officials to prepare station-specific plans to further enhance facilities. As a pilot initiative, ten metro stations will be selected for immediate development. He stated that he would continue to inspect other stations in phases to monitor passenger amenities. During his visit, he reviewed parking arrangements, sanitation conditions, and security measures.

HMRL Chief Engineer Mr. Y. Sayapa Reddy, Executive Engineer Mr. K. Shyam Mohan, General Manager (Security) Mr. Srinath Reddy, DSPs Mr Jagannath Reddy, Mr Siva Rami Reddy and other officers accompanied him during the inspection.

<<>>

**పత్రికా ప్రకటన:**

**Dt: 27.07.2026**

**మెట్రో స్టేషన్ల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి**

**అధికారులను ఆదేశించిన హెచ్ఎంఆర్ఎల్ అదనపు ఎండీ శ్రీ అజిత్ రెడ్డి**

**మెట్రో స్టేషన్ల క్షేత్ర పరిశీలన చేసిన హెచ్ఎంఆర్ఎల్ అదనపు ఎండీ**

మెట్రో ప్రయాణీకులకు మరింత మెరుగైన సేవలు అందుబాటులో ఉండేలా తగు చర్యలు చేపట్టాలని హైదరాబాద్ మెట్రో రైల్ అదనపు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ బి.అజిత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ మెట్రో స్టేషన్లు, వాటి సమీపంలోని వీధి స్థాయిలో ఉన్న సౌకర్యాలను మెట్రో అదనపు ఎండీ శ్రీ అజిత్ రెడ్డి ఈ రోజు పరిశీలించారు. ఈ మేరకు బేగంపేట్ స్టేషన్ నుండి రాయదుర్గ్ మెట్రో స్టేషన్ వరకు ఆయన మెట్రో లో ప్రయాణించారు. బేగంపేట్, అమీర్ పేట్, రాయదుర్గ్ మెట్రో స్టేషన్ల ప్లాట్ ఫామ్ లు, కాంకోర్సు లను సందర్శించారు. అక్కడ ప్రయాణీకులకు అందుతున్న సౌకర్యాల గురించి మెట్రో ఇంజినీర్లు, మెట్రో ఆపరేషన్లను నిర్వహించే కియోలిస్ సంస్థ అధికారులను అడిగి తెలుసుకున్నారు.  వీధి స్థాయిలో ఉన్న పార్కింగ్ స్థలాల వినియోగాన్ని మరింత సమర్థవంతంగా చేపట్టాల్సిందిగా అదనపు ఎండీ .సూచించారు. బేగంపేట్, అమీర్ పేట్, రాయదుర్గ్ స్టేషన్ల పరిధిలో పార్కింగ్ లను అయన సందర్శించి వాటిని ఇంకా మెరుగుపరచడానికి తగు సూచనలు చేశారు. అలాగే స్టేషన్ల దగ్గర పాటిస్తున్న స్వచ్ఛత, పరిశుభ్రతలపై కూడా ఆయన సమీక్షించారు. పిల్లర్ల మధ్య సెంట్రల్ మెరిడియన్ నిర్వహణ ఇంకా  మెరుగు పడాలని ఆయన సూచించారు. వీటిని నిర్వహణ చూసే ఏజెన్సీల పనితీరు పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేసారు. స్వచ్ఛత , పనుల నాణ్యత లోను రాజీ పడవద్దని అధికారులను ఆదేశించారు.

రాయదుర్గ్ వద్ద స్కైవాక్, ఐటీ కంపెనీలకు మెట్రో నుండి మార్గాలు, మైండ్ స్పేస్ జంక్షన్ లో మెట్రో ప్రయాణీకుల రాకపోకలను అదనపు ఎండీ శ్రీ అజిత్ రెడ్డి పరిశీలించారు. రద్దీ ఎక్కువ ఉన్న సమయంలో ఇంకా ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. మెట్రో స్టేషన్ల కింద ఉన్న వాణిజ్య సముదాయాలను ఆయన పరిశీలించారు. ప్రయాణీకులకు సౌకర్యవంతమైన, సురక్షితమైన ప్రయాణమే అధిక ప్రాధాన్యత కావాలని ఆయన అధికారులకు సూచించారు.

**స్టేషన్ల వారీ ప్రణాళికలు**

స్టేషన్లను మరింత మెరుగుగా తీర్చిదిద్దేలా స్థానిక ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రయోగాత్మకంగా మొదట పది మెట్రో స్టేషన్లను ఎంపిక చేసుకుని, అవి అన్ని విధాలా ఇంకా అభివృద్ధి జరిగేలా వెంటనే చర్యలు చేపట్టాలని మెట్రో అదనపు ఎండీ అన్నారు. తాను మిగిలిన మెట్రో స్టేషన్లను కూడా దశల వారీ పర్యటించి,ప్రయాణీకులకు అందే సౌకర్యాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తానని శ్రీ అజిత్ రెడ్డి తెలిపారు. పార్కింగ్ లు, పారిశుధ్య స్థితిగతులు, భద్రత ఏర్పాట్లను అయన అడిగి తెలుసుకున్నారు.

ఈ పర్యటన లో హెచ్ఎంఆర్ చీఫ్ ఇంజినీర్ శ్రీ వై.సాయప రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ కే.శ్యామ్ మోహన్, జనరల్ మేనేజర్ (సెక్యూరిటీ) శ్రీ శ్రీనాథ్ రెడ్డి, డిఎస్పిలు శ్రీ జగన్నాథ్ రెడ్డి, శ్రీ శివరామి రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

<<>>




SBI
Begumpet




Apollo
BISTRO
FIZZ ZONE



